ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ

ప్రసార భారతి - దూరదర్శన్, హైదరాబాద్

రసరంజని

సంయుక్త ఆధ్వర్యంలో

# నాటకోత్సవాలు

2011 జూన్ 25 నుండి 29 వరకు

వేదిక: రవీంద్రభారతి, హైదరాబాద్ (ఆం.ప్ర)

సమయం : సాయంకాలం 6.15 గంటలకు

ఆహ్వానం

Edit with WPS Office

# రసరంజని

హైదరాబాద్

(తెలుగు నాటకరంగ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ)

## కార్యవర్గం

స్థాపక అధ్యక్షులు : శ్రీ. హెచ్. జె. దొర ఐ.పి.యస్ (రిటైర్డ్)

అధ్యక్షులు : డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్

కార్యనిర్వాహణాధ్యక్షులు : ఆచార్య మొదలి నాగభూషణ శర్మ

ఉపాధ్యక్షులు : శ్రీ. బి.సి.హెచ్ (అశ్విని) సుబ్బారావు

డా॥ చాట శ్రీరాములు

శ్రీ. దుగ్గిరాల సోమేశ్వరరావు

కార్యదర్శి : శ్రీ. మట్టూరి కామేశ్వరరావు

సహాయకార్యదర్శి : శ్రీ కె. నటరాజ్

కోశాధ్యక్షుడు : శ్రీ. ఎం. ఫ్రాన్సిస్

కార్యవర్గ సభ్యులు : శ్రీ. బి. నారాయణ, శ్రీ. ఎస్. మోహన్, శ్రీ. సి. నారాయణ స్వామి.

Edit with WPS Office

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ, ప్రసార భారతి-దూరదర్శన్ హైదరాబాదు

# రసరంజని

సంయుక్త ఆధ్వర్యంలో

ఆచార్య మొదలి నాగభూషణ శర్మ గారి

# అమృతోత్సవం

(డెబ్బై అయిదు సంవత్సరాలు నిండిన సందర్భంగా)

జూన్. 25-29, 2011 సా॥ 6.15కు

రవీంద్రభారతి, హైదరాబాద్‌లో

# నాటకోత్సవాలు

Edit with WPS Office

# రసరంజని


తెలుగు నాటక బహుముఖ ప్రగతికి దోహదపడాలనే ఆకాంక్షతో మార్చి 8, 1993 న 'కన్యాశుల్కం' నాటకప్రదర్శనతో ప్రారంభమైన సంస్థ - 'రసరంజని'. కొద్ది ప్రవేశరుసుము వసూలు చేసే సంప్రదాయాన్ని ప్రారంభించింది. 'ప్రతినెల ఒకనాటకం' ప్రదర్శింపచేయడం ముఖ్యకార్యక్రమంగా, 18 సంవత్సరాలుగా నాటకరంగానికి అవిరళకృషి చేస్తూనేవుంది. సభ్యుల నాటకాలే కాక, ఇతర ప్రఖ్యాత నాటక సమాజాలవారి నాటకాలను నిరంతరంగా ప్రదర్శింపచేస్తోంది.

నాటకసాహిత్యంలో 'క్లాసిక్స్'గా పేరొందిన కన్యాశుల్కం, ముద్రారాక్షసం, ప్రతాపరుద్రీయం వంటి నాటకాలతో పాటు ఆధునిక నాటకకర్తల ప్రఖ్యాత నాటకాలు - మరో మొహెంజొదారో, ఓ మనిషీ! కథ అడ్డం తిరిగింది, శ్రీనాథుడు, అనగనగా ఒకరాజు, దేవుడు చేసిన బొమ్మ, జనమేజయం, ప్రజా నాయకుడు ప్రకాశం వంటి నాటకాలతో సహా యాభైదాకా నాటకాలను స్వయంగా ప్రదర్శించింది.

రసరంజని ఏటా జరుపుతున్న నాటకోత్సవాలు, 'ఈనాటి ప్రేక్షకులకు క్రిందటి తరం నాటకాలు' శీర్షికన రెండువిడతలుగా ప్రదర్శించిన పన్నెండు నాటకాల ప్రదర్శనలు, అలాగే తెలుగు హాస్యనాటకోత్సవాలు, బహుభాషా నాటకోత్సవాలు ప్రేక్షకజనప్రశంసలందుకున్నాయి. తెలుగునాటకరంగ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా - రసరంజని నటశిక్షణా కార్యక్రమాలకు ప్రాముఖ్యమిస్తోంది. యువనటశిక్షణ, ఉపాధ్యాయ నాటక శిక్షణ, వాచికాభినయశిక్షణ మొదలయిన నటశిక్షణలో శిబిరాలను నిర్వహించింది. ప్రఖ్యాత తెలుగుకథకుల కథలను నాటకీకరించి, కథానాటక సప్తాహం నిర్వహించింది. నాటకరచనలో, సాంకేతిక నిర్వహణలో కూడా శిక్షణా శిబిరాలు నిర్వహించడం, నాటకవిద్యాలయం, దానికి అనుబంధంగా సంచారనాటకమండలి (రిపర్టరీ)ని స్థాపించడం భవిష్యత్ కార్యక్రమాలు. నాటకరచయితలను, దర్శకులను, నటీనటులను సముచితంగా సన్మానించుకుంటోంది రసరంజని. మీ అభిమానాలను సర్వదా ఆకాంక్షిస్తున్నాం.

Edit with WPS Office

# అమృతోత్సవం



ఆచార్య
మొదలి నాగభూషణ శర్మ

Edit with WPS Office

నాటకరచయిత, దర్శకులు, నటులు, విమర్శకులు, అధ్యాపకులు, జానపద పరిశోధకులు

# ఆచార్య మొదలి నాగభూషణ శర్మ

75 సంవత్సరాల సార్థక జీవనంతో అమృతోత్సవం జరుపుకుంటున్న ఆచార్య మొదలి నాగభూషణ శర్మ గుంటూరు జిల్లా ధూళిపూడి గ్రామంలో 24 జూలై 1935 లో జన్మించారు. తల్లి శ్రీమతి. కామేశ్వరమ్మ. తండ్రి శ్రీ మొదలి సుబ్రహ్మణ్యశర్మగారు హైస్కూలు హెడ్మాష్టర్. స్వయంగా నాటకరచయిత, ప్రయోక్త, కథారచయిత అయిన ఆయనే శర్మగారికి స్ఫూర్తిప్రదాత. నాగభూషణశర్మగారు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం.ఏ. ఆంగ్లసాహిత్య పట్టభద్రులు. అమెరికాలోని ఇల్లినాయిస్ యూనివర్సిటీ నుండి నాటకదర్శకత్వంలో ఎమ్.ఎఫ్.ఏ డిగ్రీ పొందారు. నాటకశాస్త్రప్రధానాంశంగా పి.హెచ్.డి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. CIEFL నుంచి ఆంగ్ల భాషా బోధనలో, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లింగ్విస్టిక్స్‌లోనూ డిప్లొమా చేసారు.

తండ్రిగారి నేతృత్వంలో ఎనిమిదవ ఏటనే రంగస్థలంపై కాలుపెట్టిన శర్మగారు - కాలేజీరోజుల్లో బందరులో 'కన్యాశుల్కం' నాటకంలో మధురవాణి పాత్ర ధరించి ప్రసిద్ధులయ్యారు. కాలేజీలో ప్రథగానే వారి తొలి రచన 'అన్వేషణ' 1954లో భారతిలో ప్రచురితమైంది. నాటినుంచి అనేక నాటకాలు, నాటికలు, భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ వంటి ప్రముఖ పత్రికలలో ప్రచురితమయ్యాయి. సుమారు 70 నాటకాలు, నాటికలు, రేడియోనాటికలు రాసారు. స్వతంత్ర నాటకాలే కాక, పలు అనువాద నాటకాలు కూడా రచించారు. ఎన్నోసార్లు ఆంగ్లనాటకాలు, అనేకసార్లు తెలుగునాటకాలు ఆయన దర్శకత్వంలో ప్రదర్శితమయ్యాయి. అమెరికా ఇల్లినాయిస్ నాటకశాఖ ప్రదర్శించిన, డ్రమెటిక్ సొసైటీ హైదరాబాద్ (DCH) ప్రదర్శించిన, టాగోర్ - శాక్రిఫైస్, గిరాడో - మ్యాడ్ ఉమెన్ ఆఫ్ షైలా, అరబాల్ పిక్నిక్ ఆన్ ది బాటిల్ ఫీల్డ్, అలాగే ఆంధ్రంలో ది విజిట్, కింగ్ ఈడిపస్; హయవదన, తుగ్లక్, మృచ్ఛకటిక,

Edit with WPS Office

వెయిటింగ్ ఫర్ గోడో - వంటి పలు నాటకాలకు దర్శకత్వం వహించారు. 1983 నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయ నాటక శాఖలో ఆచార్యులుగా పలు ప్రఖ్యాత నాటకాలకు దర్శకత్వం వహించి, నాటకశాఖకు వ్యవస్థాపక అధ్యక్షులుగా రాణించారు. (ఆంధ్రదేశంలో నాటకశాఖకు తొలి (అధ్యక్షులు శ్రీ మొదలి నాగభూషణ) శర్మగారే. ఉస్మానియా విశ్వవిద్యాలయం, కేంద్రవిశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయాలలో నాటకశాఖకు నేతృత్వం వహించి, మహర్షి దయానంద్ సుప్రసిద్ధ నాటక అధ్యాపకులలో - ఎందరో విద్యార్థులకు మార్గదర్శకులై నిలిచిన శర్మగారి పర్యవేక్షణలో - ఆరుగురు పిహెచ్‌డి, పన్నెండుమంది ఎంఫిల్ పరిశోధనలు చేసారు. ఎందరికో పరిశోధన పర్యవేక్షకులాయన. కేంద్రవిశ్వవిద్యాలయంలో సరోజినీనాయుడు స్కూల్ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్‌కు తొలి డీన్‌గా, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ విభాగం డీన్‌గా పనిచేసారు.

తెలుగు నాటకాన్ని గురించి, సంస్కృతిని గురించి, ఆంగ్లంలో విస్తృతంగా రచనలు చేసారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ విజ్ఞానకోశాలకు, ఎన్‌సైక్లోపీడియా గ్రంథాలకు ఆంధ్రనాటక, నృత్య, జానపదకళారూపాలను గురించి వ్యాసాలు రాసారు. బ్యారి రంధువ, ఆంధ్ర ఆత్రేయ, సురభి నాటకసమాజ్ఞు ఆయన ఆంగ్లంలో వెలువరించిన గ్రంథాలు ప్రసిద్ధాలు. అలాగే పలు మిశ్ర గ్రంథాలకూ, ఇండియన్ థియేటర్ జర్నల్ (1985-90) సంపాదకులుగా చేసారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు. జానపద కళారూపాలపై, శాస్త్రీయ నృత్యరీతులపై మేటి పరిశోధనలు చేసారు. తెలుగుసాహిత్యంపై ఆంగ్ల ప్రభావం, భారతీయ దశరూపకాలు, తెలుగుసాహిత్యం - గాంధీజీ ప్రభావం, తెలుగునవలా వికాసం, రంగస్థలశాస్త్రంలో దర్శకత్వం, నవ్య తెలుగు నాటకరంగం, ఆంధ్ర ఆత్రేయ - తెలుగు నాటకరంగం వంటి తెలుగులో - ఆయన వెలువరించిన విమర్శనా గ్రంథాలు గొప్ప ఆకరగ్రంథాలు. శర్మగారు పలు జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక సంస్థలలో సభ్యులు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా పాలకవర్గ సభ్యులుగా, దక్షిణ విభాగ సలహాసంఘ సభ్యులుగా, కేంద్ర సంగీత నాటక అకాడమీ పాలకవర్గం సభ్యులుగా - ఆయన అందించిన సేవలు స్మరణీయాలు. కేంద్ర సంగీత నాటక అకాడమీ ప్రారంభించిన యంగ్ డైరెక్టర్స్ ఫెస్టివల్ రూపకల్పనలో వారు భాగస్వాములు. సురభి నాటక కళాసంఘానికి ప్రధాన సలహాదారులుగా, మిత్రులతో కలిసి రూపొందించిన 'రసరంజని' సంస్థకు కార్యనిర్వాహక అధ్యక్షులుగా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. జానపదనాటక రీతులను నాటకంలో అర్థవంతంగా ప్రయోగించడంలో, ఆంగ్ల విభిన్న శైలులలో ప్రయోగాత్మక నాటక ప్రదర్శనలను దర్శకత్వంలో ప్రదర్శింపజేయడంలో, ఆయనకు ఆయనే సాటి. భారతీయ శాస్త్రీయ నృత్యాలను గురించిన ఏకైక ఆంగ్ల త్రైమాసిక పత్రిక 'నర్తనమ్'కు శర్మగారు ప్రధాన సంపాదకులు.

Edit with WPS Office

25 జూన్ 2011
శనివారం

ఆచార్య మొదలి నాగభూషణ శర్మ గారి

# అమృతోత్సవ సభ

సాయంకాలం
6.15 గంటలకు

## సభా కార్యక్రమం

ముఖ్యఅతిథి : పద్మవిభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత
డాక్టర్. అక్కినేని నాగేశ్వరరావు

సభా ప్రారంభకులు : గౌరవనీయులు శ్రీ. వట్టి వసంత కుమార్
(పర్యాటక, సాంస్కృతిక శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

అధ్యక్షులు : డాక్టర్. కె.వి. రమణ. ఐ.ఏ.యస్
(ముఖ్యకార్యదర్శి, రెవెన్యూ (దేవాదాయ) శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

విశిష్ట అతిథులు : డాక్టర్. చాట్ల శ్రీరాములు
(ప్రఖ్యాత నాటక దర్శకులు, నటులు)
శ్రీమతి. శైలజా సుమన్
(సంచాలకులు, దూరదర్శన్, హైదరాబాదు)
డాక్టర్. యం. కాంతిరావు ఐ.పి.యస్
(సంచాలకులు, సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

Edit with WPS Office



## శ్రీ. శంకరమంచి పార్థసారధి

18 నవంబరు '1946 లో కామేశ్వరమ్మ, సత్యనారాయణ దంపతులకు జన్మించారు. Bsc పట్టభద్రులు. 1978 లో మొదటి కథ స్వాతి మాసపత్రికలో ప్రచురితం. వివిధ పత్రికలలో 200 పైగా కథలు, పూజకు వేళాయెరా, సైలెన్స్ ప్లీజ్, హళ్ళికి హళ్ళమేటి 12 నాటికలు, జింగలబండి, ప్రసన్నకు ప్రేమతో, నాటకాలు రాసిన పార్థసారధిగారు రేడియో నాటకకు జాతీయస్థాయిలో మొదటి బహుమతి పొందారు. నాటక పరిషత్తుల్లో పలుమార్లు ఉత్తమ రచయిత బహుమతులు పొందారు. 'ఎదురింటి మొగుడు - పక్కింటి పెళ్ళాం' చిత్రంతో మొదలుపెట్టి, పలు చిత్రాలకు కథ, మాటల రచయితగా పేరుపొందారు. హాస్యరచయితగా జంధ్యాలస్మారక అవార్డుతో పాటు, 2003 లో పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్యపురస్కారాన్ని పొందారు.



## శ్రీ. బి.వి.ఎస్. సత్యనారాయణ

5 మార్చి '1955 లో కిరంపూడి తూర్పుగోదావరి జిల్లాలో జన్మించారు. ఎమ్.ఎ.2, బి.ఏ డిగ్రీలు కాక, థియేటర్ ఆర్ట్స్‌లో పి.జి. డిప్లమో చేసి, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వంటివారు నిర్వహించిన- థియేటర్ టెక్నిక్స్ వర్క్‌షాపుల్లో పాల్గొన్నారు. 1976 లో 'పెళ్ళైతే ఏంచేస్తారు' తో మొదలై, ఇప్పటివరకూ మూడువందలకు పైగా నాటికలు, నాటకాల్లో నటించారు. పలు హాస్య కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమహాస్యనటుడిగా, సహాయనటుడిగా, ఉత్తమనటుడిగా అనేకబహుమతులు పొంది, 1998 లో టెలిఫిలింకు ఉత్తమ నూతన దర్శకుడిగా నంది బహుమతి పొందారు. 1981 నుండి ఆకాశవాణి, దూరదర్శన్‌లలో జెమిని, ఈటీవీలలో అనేకపాత్రలు ధరించి హాస్యనటుడిగా, ఆర్ట్ డైరెక్టర్‌గా గుర్తింపు పొందారు. [illegible]లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా వృత్తి.

Edit with WPS Office

# జుగల్‌బందీ

(నాటకం)

- రచన -
శ్రీ శంకరమంచి పార్థసారధి

- దర్శకత్వం -
శ్రీ బి.డి.యల్. సత్యనారాయణ

తేది: 25 జూన్ ' 2011 (శనివారం)

గోపాలరావు, చారుమతి అనే మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో జరిగే హాస్య సంఘటనల సమాహారం ఈ నాటకం. ఇంటి ఓనర్ చక్రధరం ఏదో ఓ వంకతో చారుమతి వెంటపడుతుంటాడు. బిజినెస్ క్లాస్ కోసం వెనుకున్న ఇల్లు ఇచ్చిన జగన్నాథం కు చక్రధరం-భార్యను కిరోసిన్ పోసి చంపిన సంగతి పేపర్లో వేసుకుంటానంటాడు గోపాల్రావ్. తన ఉద్యోగం కోసం గోపాల్రావ్ పై అధికారికి లంచం ఇచ్చిన చిరంజీవి, ఆ ఉద్యోగం రాకపోవడంతో, తన డబ్బు వాపస్ చేయమని గోపాలరావ్ ను ఒత్తిడి చేస్తాడు. ఆ పేకాటలో పడిపోయిన చిరంజీవి చనిపోయాడనీ, అతని కిడ్నీ అమ్ముకోవాలనీ తలపోస్తారు. కిడ్నీ అవసరమైన వ్యక్తి ఇచ్చినది హరి మన్నదన్న వార్త వస్తుంది. చారుమతి నాన్న సదానందం చాదస్తం పెరిగిన చెప్పలేని తరహా. మనిషిలో స్వార్థం పెరిగి, డబ్బు కోసం ఎంతటి హీనమైన పనికైనా సిద్ధపడుతున్నాడని హాస్యభరితంగా చూపే నాటకం 'జుగల్‌బందీ'

**నిర్వహణ:** శ్రీ ఎ. విష్ణుకుమార్ ❋ **సంగీతం:** శ్రీ ఎన్. చక్రపాణి ❋ ఇందులో పాల్గొనే **నటీనటులు:** శ్రీయుతులు బి.డి.ఎల్. సత్యనారాయణ, వై.ఎస్.ఎన్. రావు, సి.హెచ్. లక్ష్మీస్వామి, వెంకట శ్రీనివాసరావు, కె.ఎస్. బలరాం, కె. రవికుమార్, శ్రీమతి ఎ.కె. శ్రీదేవి.

❋ సమర్పణ: సవ్యసాచి (బి.డి.ఎల్. కల్చరల్ అసోసియేషన్) ❋

Edit with WPS Office



## శ్రీ బి.పి. ప్రసాద రావు

8 ఏప్రిల్ '1951 లో గుంటూరు జిల్లా మునిపల్లెలో జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీ బి.ఎస్సి పట్టభద్రులు. కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డిగ్రీని పొందారు. నటుడిగా, నాటక రచయితగా, దర్శకునిగా గత 35 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారు. 1974 లో రసరంజని కళాకేంద్రం స్థాపించి, దానికి అధ్యక్షులుగా వున్నారు. అనేక నాటక పరిషత్తుల ద్వారా ఉత్తమ నటునిగా సత్కారం పొందారు. నటునిగా మూడుసార్లు, నాటక రచయితగా రెండుసార్లు, దర్శకునిగా ఒకసారి, నంది నాటక అవార్డు పొందిన ప్రసాదరావుగారు - అందులో మూడుసార్లు బంగారు నందులను, ఒకసారి రజతనందిని గెల్చుకున్నారు. రంగస్థలం మీదనే కాక, ఆకాశవాణి, దూరదర్శన్ లలో కూడా నటునిగా, రచయితగా, దర్శకునిగా మంచి గుర్తింపును పొందారు.

## రసరంజని

### నిర్వహించిన నాటకోత్సవాలు

* కళా నాటకోత్సవాలు - 1998, 1999
* సురభి నాటకోత్సవాలు - 1994, 1996
* ఈతరం ప్రేక్షకులకు క్రితంతరం నాటకాలు - 2004
* ఈతరం ప్రేక్షకులకు క్రితంతరం నాటకాలు - 2005
* హాస్యనాటకోత్సవాలు - 2006
* జాతీయ నాటకోత్సవాలు - 2007

### పాల్గొన్న జాతీయ నాటకోత్సవాలు

* భారత్ రంగ్ మహోత్సవ్ (నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, న్యూఢిల్లీ) 2000, 2001, 2002, 2005
* జాతీయ నాటకోత్సవాలు ([illegible] సెంటర్, ముంబై) 2004
* దక్షిణ భారత నాటకోత్సవాలు తంజావూరు, 2004
* జాతీయ నాటకోత్సవాలు, మధురై, 2005
* ఉత్తరప్రదేశ్ నాటకోత్సవాలు న్యూఢిల్లీ, 2001
* దక్షిణ భారత నాటకోత్సవాలు, విశాఖపట్నం, 2006

# పాపం! ప్రసాదం...

(నాటకం)

రచన, దర్శకత్వం : శ్రీ. బి.పి. ప్రసాదరావు

తేది : 26 జూన్' 2011 (ఆదివారం)

శ్రీశ్రీ వంగ నిమ్మల రంగనాథం. బి.ఎ.ఎల్.ఎల్.బి. గారి మనుమడు శ్రీ ప్రసాదం. తల్లిదండ్రులు చనిపోగా తాతగారివద్దే పెరిగి 'లా' చదివి అడ్వకేటుగారి అసిస్టెంటుగా వుంటాడు. ఎప్పటిలో ఇన్ని వేలుగ విడాకుల కేసులు చూసి, విరక్తి తో పెళ్ళి చేసుకోనని, కోర్టుకెళ్ళనని ప్రసాదం మొండికేస్తాడు. ఇంట్లో టి.వి. ఛానెల్స్ ఏది చూసినా- ఆడవాళ్ళ విలనీ, వారు చేసే ఘోరాలు చూసి, భీతిల్లి, అసలు పెళ్ళాడనంటాడు. నెలలోపల్లో ప్రసాదం పెళ్ళాడకపోతే, తల్లి మొక్కు తీర్చ అనిమిత్త కాలంలోనికి రానేస్తా నని, ఏ కోర్టులోనూ గుట్టుకు మూలమనని, తాతయ్య బెదిరింపు తేల్చేస్తాడు. ఎవరో ఓ అమ్మాయిని భార్యగా చూపి తాతను మోసం చెయ్యాలని, ఓ పెళ్ళిళ్ళ బ్రోకర్ సాయంతో ఓ అమ్మాయికి, ఆమె త్రాగుబోతు తండ్రికి ఇంట్లో చోటిస్తాడు ప్రసాదం. అందరూ కలిసి పెళ్ళి చేసుకోకూడదనుకున్న ప్రసాదును పెళ్ళికొడుకును చెయ్యడం, కట్టుకున్న భర్తను చేరడానికి ఆమె ఎదుర్కొన్న బాధలు నాటక కథనం. అబద్ధాల పునాదులపై సంసారాలు నిలబడవని, తప్పు ఒప్పొకరి పట్ల సహజమని, సంసారంలో దంపతులు పరస్పరం ఇష్టంతో విశ్వాసంతో సాగాలని, సున్నితంగా ప్రబోధించే నాటకం- 'పాపం! ప్రసాదం'.

**ఆహార్యం** : శ్రీ. మల్లాది గోపాలకృష్ణ * **సంగీతం** : శ్రీ చంద్రబాబు * **దృశ్యబంధ నిర్వహణ** : శ్రీ రామశంకర శర్మ * **నటీనటులు** : శ్రీయుతులు బి.పి. ప్రసాదరావు, బాలయ్య శర్మ, పి. సుబ్బారావు, అప్పలనాయుడు, మల్లాది గోపాలకృష్ణ, మల్లికార్జునం, శ్రీమతి. సురభి ప్రభావతి.

* సమర్పణ : వంశీ నిరంజన్ కళాకేంద్రం, హైదరాబాద్. *

Edit with WPS Office



# ఆచార్య ఆత్రేయ

7 మే' 1921 లో నెల్లూరు జిల్లా లోని సూళ్ళూరుపేట మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులు దంపతులకు జన్మించిన ఆత్రేయ అసలుపేరు కిళాంబి వెంకట నరసింహాచార్యులు. ఇంటర్మీడియట్ చదివి, టీచర్ ట్రైనింగ్ పొందారు. తిరుత్తణిలో కొంతకాలం సెటిల్‌మెంట్ ఆఫీసు గుమాస్తాగా, నెల్లూరు మున్సిపల్ ఆఫీసులో గుమాస్తాగా, 'జమీన్‌రైతు' పత్రిక సహాయ సంపాదకులుగా, సజీవ ఆంధ్ర నాటక కళాపరిషత్తు కార్యదర్శిగా పనిచేసారు. నటుడు, దర్శకుడు, ప్రయోక్త, నట్టబృంద సంచాలకుడు, నాటక రచయిత. నటుడిగా, నాటక రచయితగా రంగస్థలంపై రాణించి- పరివర్తన, ఈనాడు, ఎన్.జి.ఓ, భయం, విశ్వశాంతి వంటి సాంఘిక నాటకాలతో, ఎవరు దొంగ, వరప్రసాదం, ప్రళయం, ఓటుకోసం వంటి అమెచ్యూర్ నటులకు వరప్రసాదమైన రచనలతో [illegible]కెక్కారు. చలనచిత్రరంగ ప్రవేశం చేసి, గొప్ప 'మనసుకవి'గా ఖ్యాతి గాంచినా, నాటక ప్రయోగశీలిగా రాణించారు. అతి తక్కువ మాటలతో ఎన్నో భావం ప్రకటించగల అతికొద్దిమంది తెలుగువారిల్లో ఆత్రేయ ఒకరు. 1989 సెప్టెంబర్ 13న మరణించి కీర్తిశేషులయ్యారు.

# శ్రీ బి. నారాయణ



వృత్తిపరంగా నటుడే ఐనా అదను ఎరిగి దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. 16 జూలై' 1940 లో జన్మించిన వీరు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి హైదరాబాద్ శాఖ తరఫున శిధ పత్నుని, నిశ్శబ్దాల వంటి నాటక ప్రదర్శనలకు దర్శకత్వం వహించారు. నటుడిగా అర్ధశతాబ్ది అనుభవం. రాష్ట్రంలోని అనేక పరిషత్తులలో పాల్గొని, ప్రేక్షకుల ప్రశంసలతో బాటు అనేక బహుమతులు అందుకున్నారు. 'గాలివాన', 'మరో మొహంజదారో' వంటి నాటకాలలో నటించి, ఉత్తమనటుడిగా నిలిచారు. 2000 సంవత్సరంలో 'సాగరమథనం' నాటకంలో చంద్రపాత్రకు ఉత్తమ క్యారెక్టర్ నటుడిగా నంది అవార్డునందుకున్నారు. అనేక నాటికలలో నటించి- ప్రసూనాలి దశనుంచే రంగస్థల నటునిగా ఎదుగుతూ వచ్చి, అగ్ని, ప్రతిసమ్మర్దియం, శ్రీనాథుడు, అంతిమ సిద్ధాంతం, కాకిఎంగిలి, కన్యాశుల్కం వంటి నాటకాల ద్వారా విశిష్ట ఖ్యాతి పొందారు. అనవరతం నాటక కళకు సేవ చేయాలనే తపన, ఓపిక ఉన్నంతకాలం నటునిగా కొనసాగాలనే ఆశ ఉంది.

Edit with WPS Office

రచన
కీ.శే. ఆచార్య ఆత్రేయ

# కప్పలు
(నాటకం)

దర్శకుడు
శ్రీ. బి. నారాయణ

తేది: 27 జూన్ 2011 (సోమవారం)

సామాన్యంగా ఆత్రేయ నాటకాలు అనగానే అభ్యుదయ వాద ప్రచారమో, సామ్యవాద సిద్ధాంతాలగర్జన రక్తపాతమో, విప్లవ శంఖారావాలో వుంటాయని పలువురి భావన. కానీ అందుకు విరుద్ధంగా — ఈ నాటకంలో అలాంటివేం వుండవు. కష్టపడి పైకొచ్చిన ఒకానొక కోటీశ్వరుడి కథ. 'తెప్పలుగ చెరువు నిండిన....' అన్న సుమతీ శతకం పద్యం ప్రేరణగా వ్రాసిన నాటకం ఇది. నిండిన చెరువుకి చేరే కప్పలలాగానే, చేరుతున్న బంధువుల బాధపడలేక, ఒక నాటకం ఆడి, వాళ్ల నిజస్వరూపాన్ని బహిర్గతం చేసి పంపడం — ఈ నాటక ఇతివృత్తం. ఈ నాటకం 1954లో రాసారు ఆత్రేయ. తొలిప్రదర్శన 'ఆంధ్ర ఆర్ట్స్' వారిచే విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగింది. ఆ తరువాత ఎందరెందరో ప్రదర్శించారు. ఈ నాటకంలోని సంఘటనలూ, పాత్రలూ నేటికీ మన చుట్టూతే వున్నాయి. అందుకే సార్వజనీనం, సార్వకాలికమైన నాటకం — 'కప్పలు'.

రంగాలంకరణ: రంగోద్దీపన శ్రీ డి. మోహనశంకర్, రామశంకర్ శర్మ ❋ ఆహార్యం: శ్రీ. బి. వి. రావు

నటీనటులు: శ్రీయుతులు కె. నటరాజు, మల్లాది కుటుంబశాస్త్రి, సి. నారాయణస్వామి, బి. నారాయణ, వి. ఎల్. నర్సింగరావు, ఎస్.ఎస్. రామశాస్త్రి, శ్రీనాథ తులసి, జీవన సాయి, కుమారి. ఎస్. కీర్తి, మరియు శ్రీమతి. టి. శ్రీలక్ష్మి

❋ సమర్పణ: రసరంజని, హైదరాబాద్.

Edit with WPS Office



## శ్రీ. సిక్కోలమూర్తి

సామాజిక సందేశాలతో అనేక నాటికలు రచించి, నాటక రచనలో నూతన ప్రయోగాలు చేస్తున్న ప్రముఖ రచయిత. వీరియొక్క 'పులి మళ్ళీ వస్తుంది', 'దేవుడు చేసిన బొమ్మలు', వంటి నాటికలతో ప్రసిద్ధులు. అనేక డాక్యుమెంటరీ సినిమాలు, యాడ్ ఫిల్మ్స్ కూడా నిర్మించారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలకోసం - వయోజన విద్య, మహిళా సంక్షేమం, రైల్వే, మహిళా సాధికారత అంశాలపై పలు టెలీఫిల్మ్స్ చేసారు. వివిధ టీవీ ఛానెళ్లలో ప్రసారమవుతున్న డైలీ సీరియల్స్‌కు రచయితగా నిరంతర శ్రమిస్తూ, వెయ్యికి పైగా ఎపిసోడ్స్‌కు రచన చేసారు. జెమిని టివిలో 2005 లో ప్రసారమైన 'సావిత్రి', 'డా. కె. బాలాజీ వారి 'కల్పన', 'ఆకాశం' లకు పనిచేసారు. 2006 లో 'నీలాంబరి' టెలిఫిల్మ్‌కి నంది అవార్డు లభించింది. కె. రాఘవేంద్రరావుగారి 'శాంభవి' సీరియల్‌కి ప్రస్తుతం పనిచేస్తున్నారు. నీ మొగుడు నా సొంతం, పోలీస్ డైరీ, మాధవి, వంటి మహిళల్ని సీరియల్స్ వీరికి మంచి గుర్తింపు తెచ్చాయి. కె. రాఘవేంద్రరావు, ఎ. కోదండరామిరెడ్డి, ముత్యాల, జె.కె. భారవి మొదలైన వారితో కలిసి పనిచేసారు. నాటకరంగంలో కూడా ప్రతిష్ఠాత్మక పోటీల్లో అవార్డులు సాధిస్తున్నారు.

## శ్రీ. బి. అమరేంద్ర



గురువు, పెద్దన్నయ్య అయిన నటుడు, దర్శకులు శ్రీ. భానుప్రకాష్‌గారి ప్రోత్సాహంతో 1963లో ఒక హిందీ నాటకంలో బాలనటుడిగా రంగస్థల ప్రవేశం చేసి, రేడియో, టి.వి., సినిమా మాధ్యమాలలో కూడా నటుడిగా, నిర్వాహకుడుగా, దర్శకుడిగా, సహాయదర్శకుడిగా పనిచేస్తున్న అమరేంద్ర జీవితమంతా నాటకరంగానికి అంకితమైన పట్టభద్రులు. ప్రసారభారతి లో 'ఎ' గ్రేడ్ ఆర్టిస్టు. ఆకాశవాణిలో దాదాపు 6500 నాటకాలలో, సీరియల్సులో పాల్గొన్నారు. నటుడిగా, దర్శకుడిగా రంగస్థలంపై 4000 ప్రదర్శనలిచ్చారు. అమృతవాణి రేడియోద్వారా 1800 నాటకాలను ప్రసారం చేశారు. 800 దూరదర్శన్ నాటికలలో, 75 టీవి సీరియల్స్‌లో నటించారు. డబ్బింగ్ ఆర్టిస్టుగా దాదాపు 400 సినిమాలకు, 600 టి.వి. ఎపిసోడ్స్‌కు, 350 డాక్యుమెంటరీ చిత్రాలకు గాత్రధారణ చేసారు. పలు టెలీఫిల్మ్‌లకు, సీరియల్స్‌కు దర్శకుడిగా నాలుగుసార్లు నంది అవార్డులు పొందారు. ఆడాళ్ళూ మీకు జోహార్లు, వేగుచుక్కలు, వీర తెలంగాణ వంటి 18 సినిమాలలో నటించారు. 1969లో 'అభ్యుదయ మనోరంజని' నాటక సంస్థను స్థాపించి నిర్వహిస్తూ వస్తున్నారు.

Edit with WPS Office

# 'ఐ.పి.యం'

(నాటకం)

రచన
శ్రీ వి. శ్రీశైలమూర్తి.

దర్శకత్వం
శ్రీ బి. అమరేంద్ర

తేది : 28 జూన్' 2011 (మంగళవారం)

రచయితకి సామాజిక బాధ్యత ఉంటుందని అన్న ప్రశ్నతో జాత్రగా సంబంధం లేని ఓ రచయితకి అల్లారుముద్దుగా పెంచుకున్న ఓ కూతురుంది. అతడికు జీవితమే కాక `నేరం' కూడా వచ్చి మారిన (ఆఫీసర్) ఎంచుకున్నాడు. అనుకోకుండా కూతురు మొగుడూ పిల్లలతో తన్నుల్లో కూరుకుపోయాడు. ఒంటరిగా వేరే ఊళ్లో ఉద్యోగం చేసే మొగాడు సాధారణంగా దిగేలాపుతో!.... ఆ తరువాత చిత్రవిచిత్రమైన మలుపులు... ఊహించని చోట ఊహించని విధంగా తారసపడే ఈ నాటకంలో- 'పెంచుకోవడం కూడా లేదు' అనే నవల రచయిత 'రంగనాథ్' కి తోడుగా 'పుట్టలో పురుగు'ను సృష్టించగల 'గ్రామసింహం', తెలం కప్పు ఎక్కడ తెలియని 'కొండడను', అపరిమిత భయస్తుల 'మాల్', వేరుతో బాధపడే 'షా.రి', 'నాకేం భయం లేదు' అనే 'గంగ', 'గిరిజ' తో కొలువుదీరిన 'ఆరాధ్య' వీరంతా ఉన్నారు. ఐ.పి.యం... ఈ పొడి అక్షరాల అర్థం కావాలంటే చూసి తీరాల్సిన నాటకం.

ఆహార్యం : శ్రీ బి.వి. రావు ❋ రంగాలంకరణ : నాగబాబు ❋ **నటీనటులు :**
శ్రీయుతులు పి. నాగేశ్వరరావు, యం. యస్. కె. ప్రభు, బి. అమరేంద్ర, నిట్టల శ్రీరామమూర్తి, పుండరీకాక్షశర్మ, బి.వి. హరి, మాచూరి వేంకటేశ్వర్లు, శ్రీమతి. సురభి ప్రభావతి, శ్రీమతి. లలితారెడ్డి.

❋ సమర్పణ : శ్రీ యువభారతి, హైదరాబాద్ ❋

Edit with WPS Office



## డా. పి.వి. రమకుమార్

గుంటూరు స్వగ్రామం. వీరు అగ్రికల్చర్‌లో ఎమ్మెస్సీ, పిహెచ్‌డి.ని చేశారు. రేడియో కోసం, రంగస్థలానికి అనేక నాటికలు రాయడమే కాక, పలు నాటికల్లో నటించారు. 1993లో ఉత్తమ రేడియో హాస్యనాటక రచయితగా 'తిమిరంలో సమిధ'కు జాతీయస్థాయిలో బహుమతి పొందారు. 'ఇప్పుడు' నాటకానికి ఉత్తమ రచన బహుమతి లభించింది. బాపట్ల వ్యవసాయ కళాశాల ప్లాంట్ బ్రీడింగ్ విభాగం ప్రొఫెసర్ & హెడ్‌గా వృత్తి నిర్వహిస్తూనే నాటక రచన ప్రవృత్తితో రాష్ట్రస్థాయిలో వివిధ పరిషత్‌లలో ఉత్తమ ప్రదర్శన, నటన, హాస్యనటన, క్యారెక్టర్ నటుడు, సహాయనటుడు, విలన్ బహుమతులను పొందారు. ఆకాశవాణి నాటక పోటీల రచనల ఎంపికలో, బాలనాటికల పోటీలకు, రాష్ట్రస్థాయి లలిత సంగీత పోటీలకు పలుసార్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అక్కినేని నాటక కళాపరిషత్, వాసిరెడ్డి సీతాదేవి జాతీయస్థాయి వంటివి- నాటకరచనకు గాను పలు బహుమతులు సంపాదించారు.



## శ్రీ. ఉప్పలూరి సుబ్బరాయ శర్మ

స్వస్థలం విజయవాడ. బి.కాం. చదివారు. 1960లో సత్రీవ్ దేస్‌లోనే 'పెద్దబ్బాయి' నాటకం ద్వారా రంగస్థల ప్రవేశం చేశారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అకౌంట్స్ సూపరింటెండెంట్‌గా ఉద్యోగ విరమణ చేశారు. నూటయాభైకి పైగా నాటికలు, నాటకాల్లో పాల్గొని రాష్ట్రంలో అనేకసార్లు ఉత్తమనటుడు, ఉత్తమ దర్శకుడు అవార్డులు పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం వారి శ్రీ పైడిలక్ష్మయ్య పురస్కారం, యువ కళావాహిని చే బళ్ళారి రాఘవ పురస్కారం, ఉత్తమ కళాకౌశల పురస్కారం, రసమయి రంగస్థల పురస్కారం వంటివి ఎన్నో లభించాయి. తొలి నంది నాటకోత్సవాలలో ప్రాంతీయ జడ్జిగా, విజయవాడ నంది నాటికలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రంలో 'ఎ' గ్రేడ్ డ్రామా ఆర్టిస్టు. 1977లో టి.వి.లో తొలి తెలుగు ప్రదర్శనతో మొదలుపెట్టి, నేటికీ టి.వి. కళాకారునిగా వెలుగొందుతూ, అయిదుసార్లు టి.వి. నంది అవార్డులు అందుకున్నారు. నంది అవార్డులకు 3 సార్లు న్యాయనిర్ణేత. సుమారు 200 సినిమాల్లో నటించారు.

Edit with WPS Office

# ప్రమాదస్వీకారం

(నాటకం)

రచన
డాక్టర్. పి.వి. రామకుమార్

✻

దర్శకత్వం
శ్రీ. ఉప్పలూరి సుబ్బరాయశర్మ

✻

తేది: 29 జూన్ '2011 (బుధవారం)

ఒక ఎం.ఎల్.ఏ తను మంత్రిగా వున్న కాలంలో చేసిన తప్పులకి, అవినీతి పనులకి మరోసారి మంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు – ప్రమాణ స్వీకారానికి వెళ్లబోయేలోపు ఎదుర్కొన్న ఇబ్బందులు, అడ్డంకులు, తన భార్య, కొడుకు వల్ల పడిన చికాకులు, తన సెక్రటరీ, గన్‌మెన్ ల నుంచి ఎదుర్కొన్న వ్యంగ్యబాణాలు, మీడియావారి అత్యుత్సాహం, దూరపుబంధువులతో వచ్చిన ప్రమాదం, హాస్యరసప్రధానంగా చూపిస్తూ, మనిషి తను చేసే తప్పులకు తానే ఏ నాటికైనా శిక్ష అనుభవించక తప్పదన్న సత్యాన్ని చెప్పే నాటకం `ప్రమాదస్వీకారం.

**రంగాలంకరణ:** శ్రీ రామశాస్త్రి ✻ **సంగీతం:** శ్రీ. నల్లూరి సుధీర్ కుమార్

**నటీనటులు:** శ్రీయుతులు ఉప్పలూరి సుబ్బరాయశర్మ, చిట్టల శ్రీరామమూర్తి, సుసర్ల కామేశ్వరశర్మ, జి.ఎస్.సుబ్రహ్మణ్యం, ఎ. మల్లికార్జునరావు, మల్లాది గోపాలకృష్ణ, విజయవర్ధన్, చి. జీవనసాయి, శ్రీమతి. పద్మప్రియ.

✻ సమర్పణ: చిన్నకోట విజయరామ్ మెమోరియల్, హైదరాబాద్.

Edit with WPS Office

29 జూన్ 2011
బుధవారం

ముగింపు సమావేశం

# గ్రంథావిష్కరణ సభ

సాయంకాలం
6.15 గంటలకు

ఆవిష్కరింపబడే గ్రంథాలు

'రెండు శ్రవ్య నాటికలు', 'నాటికా సంపుటి'

శ్రీ పురాణం సూరిశాస్త్రి గారి

'నిత్యరామాయణము', 'నిత్యశ్లోకము'

అధ్యక్షులు : **డా॥ కె.వి.రమణ**. ఐ.ఏ.యస్
(ముఖ్యకార్యదర్శి, దేవాదాయ (ధర్మాదాయ) శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

ముఖ్యఅతిథి గ్రంథావిష్కర్త : **శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు** (ప్రముఖ పాత్రికేయులు)

విశిష్ట అతిథులు : **డా॥ అనుమాండ్ల భూమయ్య** (ఉపాధ్యక్షులు, పొ.శ్రీ. తెలుగు విశ్వవిద్యాలయం)
**శ్రీమతి శైలజా సుమన్** (సంచాలకులు, దూరదర్శన్ హైదరాబాదు)

గ్రంథపరిచయం : **డాక్టర్ ఓలేటి పార్వతీశం** (కార్యక్రమ నిర్వహణాధికారి, దూరదర్శన్)

ఆత్మీయ అతిథులు : **శ్రీ మల్లాది నరసింహశాస్త్రి, శ్రీ ఎం.ఎస్.మూర్తి** (మిత్రులు)
**శ్రీ దుగ్గిరాల సోమేశ్వర రావు**

వందన సమర్పణ : **శ్రీ ముట్నూరి కామేశ్వరరావు** (కార్యదర్శి, రసరంజని)

Edit with WPS Office

# కృతజ్ఞతలు

ఈ 18 సంవత్సరాల ప్రస్థానంలో రసరంజని ఎందరో నాటకాభిమానుల, పోషకుల అభిమానాన్ని, ఆదరణను, ఎన్నో సంస్థల సహకారాన్ని కృతజ్ఞతా పూర్వకంగా స్వీకరించింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, స్వస్థలి, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సంస్థలకు, మా అధ్యక్షులు **శ్రీ హెచ్.జె. దొర** గారి అభిమానం, ఆదరణ సహాయం మరువలేనిది. ప్రస్తుత మా అధ్యక్షులు **డాక్టర్ కె.వి. రమణ** గారు చూపే వాత్సల్యం, తెలుగు వారి సాంస్కృతిక సంప్రదాయాల మీద వారికున్న అభినివేశం, ముఖ్యంగా రసరంజని యెడల వారు చూపే అనురాగం మాకు నిత్యనూతన స్ఫూర్తినిస్తున్నాయి. అలాగే మా కార్యనిర్వాహక అధ్యక్షులు **ఆచార్య మొదలి నాగభూషణ శర్మ** గారికి, మా ఉపాధ్యక్షులు **శ్రీ బి.సి.హెచ్.వి. సుబ్బారావు (అశ్విని), డాక్టర్ చాట్ల శ్రీరాములు, శ్రీ ముక్కెర సోమేశ్వర రావుల** సహాయ సహకారాలు మాకు కొండంత అండగా ఉంటున్నాయి. వీరందరికీ మా కృతజ్ఞతాంజలి.

**రసరంజని** భవిష్యత్తుకి రూపురేఖలు దిద్దిన పూర్వ కార్యదర్శి **కీర్తిశేషులు జె.వి. సోమయాజులు** గారికి, సహాయ కార్యదర్శి **కీర్తిశేషులు గరిమెళ్ళ రామమూర్తి** గారికి మా స్మృత్యంజలి. మా నాటక సమారోహాలలో నిత్యనూతన సదాచరణపై ఒక విస్తృత కుటుంబ స్ఫూర్తిని మాకు కలుగజేసిన మా సభ్యులందరికీ, సహకార్యవర్గ సభ్యులకు మా కృతజ్ఞతాంజలి. ఎవరి సహాభాగిత్వం మా నాటికలకు పుష్టిని, తుష్టిని కలుగజేస్తున్నదో ఆ సహృదయ ప్రేక్షక మిత్రులకు, మీడియా మిత్రులకు మా కృతజ్ఞతా పూర్వక వందనాలు.

ఈ అయిదు రోజుల నాటికలను విజయవంతం చేయడానికి సహకరించిన సంస్థలకు మా కృతజ్ఞతలు. ఇందులో భాగస్వాములైన పెద్దలందరికీ పేరుపేరునా మా కృతజ్ఞతాంజలి.

— ముట్నూరి కామేశ్వరరావు
కార్యదర్శి

Edit with WPS Office